తెలుగు సారస్వత సాంస్కృతిక సంఘము
Telugu Literary And Cultural Association

# మధ్య తరగతి మనిషి

*Bhammidipati Kameshwari*

This page uses Unicode. If your computer does not display Telugu script, please read and enjoy the pdf version. If you would like to set your computer up to display Telugu Unicode, please see help here

మధ్య తరగతి మనిషి
- భమ్మిడిపాటి కామేశ్వరి

చాలీ చాలని రాబడి
చేబదుళ్ళ రాపిడి
చింతా వంతల చిత్తడి
చేదు అనుభవాల సవ్వడి

పిల్లపాపల విద్యా వినోదాల వరవడి

పెళ్ళిళ్ళు, పేరంటాలు

కట్నకానుకల కిరికిరి,

మధ్య మధ్య
పార్టీలు పేరంటాలు
ప్రెజంటేషన్ల సందడి

వచ్చే పోయే చుట్టాల
పక్కాల విందువినోదాల

మోమాటపు మర్యాదల వత్తిడి

వల్లమాలిన భేషజాల మోజులో

ఇన్‌స్టాల్మెంటు స్కీముల హోరులో

ఇక్కట్లపాలౌ ఇంగితపు ఇబ్బంది

సంపన్నుల సాటికాలేక

నిరుపేదల సరసన జేరలేక

సతమతమౌ

ఉండీలేని ఈతిబాధల
అప్పుల తిప్పలతో
అడుగడుగునా
అలమటించు
మధ్యతరగతి
మనిషి

Post your comments on this article